పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 08, 2019.

రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టు బాటు ధర చెల్లించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ విధాన గౌతమీ సమావేశపు హాలులో ధాన్యం కొనుగోలుపై సంబంధిత శాఖల అధికార్లు మిల్లర్స్ తో జాయింట్ కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు మాటాడుతూ మిల్లర్స్ సార్టెక్సు మిషన్లు ఉన్నవారిలో ధాన్యం కొనుగోలుకు 87 మంది ముందుకు వచ్చారని మిగిలిన మిల్లర్స్ కూడా ధాన్యం కొనుగోలు చేసి సహకరించాలన్నారు. శ్రీకాకుళం జిల్లాకు సార్టెక్సు మిషన్లు ద్వారా వైరటీ వారి మిలింగ్ చేసి ప్యాకడ్ రైసు సరఫరా చేయటంలో మిల్లర్స్ మంచి సహకార మిచ్చారని జెసి తెలిపారు. ఇక ముందుకూడా ఇదే విధంగా బియ్యం ప్యాక్ చేసి పంపించి ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన మిల్లర్స్‌ను కోరారు. అదే విధంగా వ్యవసాయశాఖ ఇ క్రాప్ బుకింగ్ ద్వారా ఏ రైతుకు ఎంత విస్తీర్ణం భూమి ఉంది ఏఏ రకం ధాన్యం పండిస్తున్నారు తదితర వివరాలను పౌర సరఫరాల శాఖకు అందజేయాలని జెసి ఆదేశించారు వ్యవసాయ శాఖ డిడి మాట్లాడుతూ ఖరీఫ్ లో 2.24లక్షల హెక్టార్లకుగాను 2.20 లక్షల హెక్టార్లలో వరి సాగు చేసారని ఇప్పటికే 8వేల ఎకరాల్లో కోతలు కోసారన్నారు. 94శాతం రైతులకు సంబంధించి వివరాలు ఇ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందని, మిగిలిన 6 శాతం వివరాలు సేకరించి వివరాలు పౌరసరఫరాల శాఖ వారికి అందజేస్తామని తెలిపారు. డిఆర్ డిఎ పిడి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అలాటే డిసిప్లే బోర్డులు ఏర్పాటు చేస్తామని, విస్తృత ప్రచారతో పాటు కరపత్రాలు, పంపిణీ చేస్తామని తెలిపారు. తూకం మిషన్లు మార్కెట్ శాఖ చే సీల్ వేసిన వాటినే వాడాలని వేరే మిషన్లు వాడకూడదని జెసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ మిల్లర్స్ ఎమ్ఓయు ఇచ్చిన వెంటనే పి.పి.సిలకు టాగ్ చేస్తామన్నారు. అదే విధంగా మిల్లర్ బ్యాంకు గ్యారంటీలు రెన్యూవల్ చేయించుకోవాలని తెలుపగా మార్చి వరకు బ్యాంకు గ్యారంటీలు ఉన్నాయని తిరిగి మార్తిలో చేస్తామని మిల్లర్స్ తెలిపారు. ప్రతి పి.పి.సి కి టెక్నికల్ అసిస్టెంట్ ను మంజూరు చేస్తామన్నారు. మిల్లర్స్ ప్రెసిడెంట్ ద్వారంపూడి భాస్కర రెడ్డి మాట్లాడుతూ సార్టెక్సు మిషన్లు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయని, అవసరమైతే బయట నుంచి కూడా తెచ్చి సహకరిస్తామని తెలిపారు. మిల్లర్స్ ప్యాకడ్ రైస్ నాణ్యమైనవి అందజేసి జిల్లాను మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు.

పరిశ్రమల శాఖ జిఎమ్ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్టెక్సు మిషన్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని దీనిని మిల్లర్స్ వినియోగించుకోవాలన్నారు. సబ్సిడీ 15-25 శాతం వరకు ఉంటుందని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ నవోదయ రీషెడ్యూలు నుంచి పథకమని, మిల్లర్స్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ మాట్లాడుతూ కొత్తగా సార్టెక్సు మిషన్లు ప్రారంభించే వారు త్వంగా మొదలు పెట్టాలని సూచించారు. అదే విధంగా మిల్లర్స్ ఎమ్ ఓయులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలక్టరు వారు జిల్లాలో ప్లాస్టిక్ వాడకంను తగ్గించుటకు మరియు వాడిన ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైయిన్లు, చెరువులు, నదుల్లో చేరి పర్యావరణం పాడవుతుందన్నారు. ఇందుకు గాను ఒక కేజ్ ప్లాస్టిక్ ( వాడిన బాటిల్స్ కవర్స్, తదితర వాటికి ) ఒక కేజీ బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని ఇందుకు మిల్లర్స్ సహకరించాలని వారి సామర్థ్యంను బట్టి ఇవ్వడానికి ముందుకు రావాలన్నారు. అలాగే తక్కువ రేటు నిర్ణయించాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఎమ్ జయరాములు, డిఎస్ఓ ప్రసాదరావు, డిసిఓ పాండురంగారావు, సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)